ప్రజా సమస్యల పరిష్కార వేదికలు

కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు

- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ

విశాలాంధ్ర-తిరుపతి: భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం తిరుపతి పరిధిలోని ఏబి బర్ధన్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన బర్ధన్ కమ్యూనిటీ భవన్ నీ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పార్టీ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి ఆవిష్కరించారు. పార్టీ కార్యా లయ స్థలానికి నిర్మాణానికి సహకారం అందించిన గణపతి నాయుడు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారా యణ మాట్లాడుతూ సమాజ హితం కోసం, ప్రజా సమస్యలు చర్చించేందుకు పార్టీ కార్యాలయాలు నిర్మించడం జరుగుతోంది అన్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వడంలో విఫలం చెందుతున్న తరుణంలో సీపీఐ ఆధ్వర్యంలో భూములు ఆక్రమించి పంచడం జరిగింది అన్నారు. తిరుపతి పరిధిలో 20 కాలనీలు నిర్మించి వేలాది మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది అన్నారు. పేదలు వాడే చెప్పులు పై పెద్ద ఎత్తున జి ఎస్ టి విడిచి కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు మంచి జరిగే నిర్ణయాలు చేస్తున్నారు అన్నారు. బర్ధన్ అతీ చిన్న వయసులో ఎం ఎల్ ఏ గా నాగపూర్ లో గెలుపొందారు అని అన్నారు. చివరి శ్వాస వరకు పార్టీ కార్యాలయం లో వున్నారు అని అన్నారు. పేద ప్రజల కోసం పేద ప్రజా సమస్యల పై పోరాటం చేసిన కామ్రేడ్ బర్ధన్ పేరుతో కాలనీ నిర్మించి ఆయన పేరుతో భవనం నిర్మాణం చేయడం అభినందనీయం అన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ డ్రాప్ అవుట్స్ విద్యార్థుల్ని స్కూల్స్ లో చేర్పించేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నగర పార్టీ కృషి చేయాలి అని పేర్కొన్నారు. పార్టీ కార్యాలయ నిర్మాణానికి సహకరించిన దాతలు గణపతి నాయుడు, శ్రీ విద్యకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాక్రిష్ణ, కుమార్ రెడ్డి, నదియా, నగర కార్యదర్శి విశ్వనాథ్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్, శివ, బాబు, ఎన్ డీ రవి, మంజుల, పద్మనాభ రెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ బాధితులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : ఫ్లోరైడ్ ప్రాంత మండలాలలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆర్ డబ్ల్యుఎస్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్లో స్పందన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ , రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జాతీయ ఫ్లోరోసిస్ నివారణ కార్యక్రమంలో భాగంగా ఫ్లోరోసిస్ బాధితులకు వీల్ చైర్స్ మరియు రిహాబిలిటేషన్ ఎక్విప్మెంట్స్ కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఫ్లోరైడ్ ప్రాంత మండలాలలో త్రాగునీరు సౌకర్యం కలిగించేల చర్యలు తీసుకోవాలని అర్డబ్ల్యూఎస్ శాఖ అధికారును ఆదేశించారు. ప్రతి ఫ్లోరైడ్ బాదిత గ్రామం లోని పాఠశాల విద్యార్థులకు, మరియు గ్రామ ప్రజలకు డెంటల్ ఫ్లోరోసిస్ మరియు స్కెలిటల్ ఫ్లోరోసిస్ ను ప్రారంభ దశలోనే గుర్తించాలని అన్నారు. ప్రజలకు సేవ చేసే కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఎప్పుడు ముందు ఉండి మరిన్ని సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డా. శ్రీహరి, డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్ డా కిరణ్ నాయక్, రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ డాక్టర్ ప్రణీత్, రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

నేటి రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

- విద్యార్థి సంఘాలు ఎఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్ పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి అంబేద్కర్ సర్కిల్ నందు విద్యార్థి సంఘాలు బంద్ కి పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శ్రీ కాళహస్తి ఏరియా కార్యదర్శి సంగనపల్లి సురేష్ , టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రసిడెంట్ కొబాకు లక్ష్మణ్ లు మాట్లాడుతూ విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొస్తామని జగన్మోహన్ రెడ్డి చెప్పినప్పటికీ విద్యారంగాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని విరమించుకోవాలి ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని,ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని, హాస్టల్ విద్యార్థులకు పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ ,కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని, కార్పొరేట్ కళాశాలలో, పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, పెండిం గ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల నిధులను తక్షణమే విడుదల చేయాలని, డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్ , మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించు కోవాలని, విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ , టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి విశ్వవిద్యాలయాల అభివృద్ధికి 200 కోట్లు నిధులు కేటాయించాలని, రాజకీయ జోక్యాన్ని నివారించి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకి మెగా డీఎస్సీ నిర్వహించాలని, ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ, వెనుకబడిన హాస్టల్స్ మౌలిక వసతులు కల్పించాలని, కుక్ కమాటి వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులో ఛలో అసెంబ్లీకి పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంకు శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ గిరిజన హాస్టల్ లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తానని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ పిల్లలకు విద్య సామాగ్రి పంపిణీ చేసిన జై భీమ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని కుమారస్వామి తిప్ప మునిసిపల్ అప్పర్ ప్రైమరి స్కూల్‌లో సోమవారం జై భీమ్ ప్రజాసంరక్షణ సమితి అధ్యక్షులు షేక్.కరీముల్లా ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు పలక, పెన్, పెన్సిల్, లబ్బార్, షర్పణర్, కాపీరైటింగ్ బుక్, క్రేయాన్స్‌లను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్.తేజశ్రీ, న్యాయవాది సి.సుజాత విచ్చేసి పిల్లలకు విద్యాసా మాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మీరు మంచి పేరు తేవాలని వారు కోరారు. అనంతరం జైభీమ్ అధ్యక్షులు షేక్.కరీముల్లా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులను గౌరవించడం బాల్యం నుంచే నేర్చుకోవాలన్నారు. సమాజంలో ప్రజలపట్ల సత్ప్రవర్తన కలిగి ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ప్రజాసంరక్షణ సమితి వైస్ ప్రెసిడెంట్ సయ్యద్, ఇస్మాయిల్, ఆల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సోసైటి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జి. మధు, పాస్టర్ శ్యాంవల్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆప్యాయతతో ఆదరించండి

: వైఎస్ఆర్ సిపి యువనేత ఇరువారం సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - తిరుపతి : దివ్యాంగులు ఆప్యాయతతో ఆదరించాలని వైఎస్ఆర్ సిపి గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలానికి చెందిన యువనేత ఇరువారం సుబ్రహ్మణ్యం అన్నారు సోమ వారం రామచం ద్రాపురం మండలం సి.రామాపురం సమీపంలోని అక్షయక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ యం.సి. విజయా నంద్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి దివ్యాం గుల నడు మ భారీ కేక్ కట్‌చేసి పంచిపెట్టారు ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ నా రాజకీయ గురువు విజయానంద్ రెడ్డి ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని నిరంతరం ప్రజా సేవకే అంకితమైన ఆయన అడుగుజాడల్లోనే తాము నడుస్తూ ప్రజా సేవచేస్తామన్నారు అందులో భాగంగా ఉడతాభక్తిగా ప్రతి యేటా అక్షయ క్షేత్రంలోని మానసిక దివ్యాంగుల బాలికలకు ఉదయం అల్పాహారం, వారికి అవసరమైన ముడిసరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో వివిఎస్ఆర్ యువసేన నాయకులు మాతయ్య, చిరంజీవి, రామకృష్ణ, మురళి, నరేష్, గిరి, సిద్ధార్థ, శ్రావణ్, రామ్ చరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి వినతిపత్రం సమర్పించిన సీసీఆర్ ప్రతినిధులు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెం ట్ పోస్టులను భర్తీ చేయాలని స్థానిక ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజుకు సీసీఆర్ స్టేట్ జాయింట్ సెక్రటరీ గుత్తి త్యాగరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.స.హ చట్టం ద్వారా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంకు సంబంధించి కారిపాకం గ్రామం రికార్డులు కొన్ని పరిశీలించడం జరిగింది.ఇటీవల జరిగిన రికార్డుల పరిశీలనలో గమనించిన అంశాల్లో భాగంగా మొదటి మెట్టు గా మండలంలో ఏడు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా వున్న విషయంను గుర్తించడం జరిగిందని సీసీఆర్ ప్రతినిధి ఏలీయేజర్ పల్లిపట్టు తెలిపారు.మండలంలో రెండు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరగడం లేదని తెలిసిందని సీసీఆర్ ప్రతినిధులు తెలిపారు.మిగిలిన ఐదు చోట్ల, మెట్ ల సహాయం తో పనులు చేయిస్తున్న విషయం పై సీసీఆర్ ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.ఈ ఏడు పోస్టులు భర్తీ చేయడం ద్వారా,ఉపాధి పని దినాలు వీలైనంత ఎక్కువ ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని సీసీఆర్ ప్రతినిధులు తెలిపారు.తగు చర్యలు చేపడుతామని ఎంపీడీఓ తెలిపారు.

డాక్టర్ మస్తాన్‌యాదవ్‌ని ఘనస్వాగతం పలికిన దగ్గవోలు గ్రామ స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకలు

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా,డక్కిలి మండలం,దగ్గవోలు గ్రామ శక్తి సరూపిణి శ్రీ శ్రీ శ్రీ తాళమ్మ తల్లి కొలుపు మహెూత్సవం కార్యక్రమం సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు వెంకటగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో బాగుండాలని అమ్మవారిని కోరుకున్నారు. అనం తరం డాక్టర్ మస్తాన్ యాదవ్ గారు దగ్గవోలు గ్రామ ప్రజలందరినీ ఆప్యాయతంగా పలకరించారు.లివారితో పాటు ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్,దక్షిణ భారతదేశం అధ్యక్షులు(2022-2023).చిన్న మస్తాన్ మరియు వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు,డాక్టర్ మస్తాన్ యాదవ్ గారి స్నేహితులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

స్పందన కార్యక్రమానికి ఫిర్యాదుల వెల్లువ

తక్షణమే అర్జీకి పరిష్కారం చూపుతున్న తహసీల్దార్

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన స్పందన కార్యక్రమానికి ఫిర్యాదులు అధిక సంఖ్యలో వచ్చాయి. స్పందన కార్యక్రమం లో వచ్చిన అర్జీలకు తహసీల్దార్ అప్పటి కప్పుడు పరిష్కారం చూపిస్తున్నారని స్పందన కు వచ్చిన ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

దాతృత్వం చాటుకున్న బాల్య మిత్రులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య మిత్రులు తమ దాతృత్వం చాటుకున్నారు. ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడు తున్న బాల్య స్నేహితునికి ఆయన చిన్ననాటి మిత్రులు రూ.20వేలు ఆర్థిక సాయంచేసి ఆదుకు న్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన వంశీకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. మెరుగైన వైద్య సేవలు పొం దడానికి అతనికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర య్యాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీబీఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో 1989-90లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఈ విషయం తెలుసుకున్నారు. అందరూ కలసి తమ బాల్య మిత్రు డు వంశీకృష్ణకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అందరూ కలసి ఆయనకు రూ.20వేలు ఆర్థిక సాయం చేశారు. ఇందుకు వంశీకృష్ణ తన బాల్య మిత్రులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

సామాజిక రుగ్మతులను రూపుమాపాలి

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం: జిల్లా న్యాయ సేవ సదన్ కార్యదర్శి కరుణ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు : స్వయం సహాయక సంఘాల సభ్యులు సామాజిక రుగ్మతలు నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా సదన్ కార్యదర్శి కరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా మహిళ సమాఖ్య సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న తరుణంలో నేటికీ పలు ప్రాంతాల్లో మూఢనమ్మకాలు సామాజిక రుగ్మతలు కొనసాగుతున్నాయని ఇది విచారించదగ్గ విషయం అన్నారు. సామాజిక రుక్మతులు నిర్మూలనకు స్వయం సహాయక సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. స్వయం సహాయ సంఘాలు ఏర్పాటుతో మహిళల్లో చైతన్య నెలకొందని ఇదే దిశగా సమాజంలో ఉన్న రుగ్మతులను కూడా రూపుమా పేందుకు సంఘాలు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల సమస్యల పరిష్కారం కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులు బాధ్యత గా పనిచేయాలన్నారు. మహిళలు ఆర్థిక స్వాలంబనతో పాటు సమాజ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు ఇవ్వాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. న్యాయ వ్యవస్థలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత న్యాయ సేవలు అందిం చేందుకు అనేక సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. మహిళలు తమ సమస్యలను పరిష్కరిం చుకున్నందుకు కోర్టులు ఉన్న ప్రాంతాల్లో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఏర్పాటు అయ్యాయని వీటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో తోటి మహిళలు ఎలాంటి ఇబ్బందులకు గురవుతున్న లేక న్యాయపరంగా ఎలాంటి సేవలు కావాలన్నా బాధ్యతగా సమాచారాన్ని మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీలకు తెలపాలన్నారు. వీటి ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందే అవకాశం ఉందన్నారు. న్యాయపరమైన అంశాలపై ఎలాంటి అనుమానాలు ఉన్న జిల్లాలో ఉన్న మండల కమిటీ లను సంప్రదించవచ్చు అన్నారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీలను జిల్లా న్యాయ సేవా సదన్ పర్యవేక్షిస్తున్నారు. అలాగే సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో టెలీలా అనే వినూత్న న్యాయ సేవ సదుపాయం కూడా ఉందన్నారు. ఈ యాప్ ద్వారా నేరుగా తమ సమస్యను ప్రస్తావిస్తే ఉచితంగా న్యాయపరంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇది జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతుందని చెప్పారు. ఇందులో ప్యానల్ లాయర్ ద్వారా మహిళలకు ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు . మహిళల కోసం ఉన్న చట్టాలను హక్కులను సద్వినియం చేసుకోవాలన్నారు. కేంద్ర న్యాయ వ్యవస్థ మహిళలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు అనేక సదుపాయాలు కల్పించిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా మహిళా చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా గ్రామీణ సంస్థ ద్వారా మహిళా అభ్యున్నతికి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వీటిని గ్రామీణ ప్రాంతంలోని మహిళలు చక్కగా వినియోగించుకుని సామాజిక ఆర్థిక స్వాలంబన పొందాలన్నారు. చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం స్వయం సహాయక సంఘాలు రుణాలకే పరిమితం కాకుండా మహిళా చట్టాలు హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాజిక రుగ్మతులు ఉంటే వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. మహిళలకు ఉచితంగా న్యాయ సేవ అందించేందుకు న్యాయవ్యవస్థ అనేక సదుపాయాలు కల్పించిందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళా చట్టాలపై స్వయం సహాయ సంఘ సభ్యులకు సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ని మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిం చేందుకు సంఘ సభ్యులు చొరవ చూపాలన్నారు. మండల స్థాయి సమావేశాల్లో మహిళా చట్టాలపై సుదీర్ఘ చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే సహాయక సంఘాలు సామాజిక సేవలో కూడా కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ అధికారులు వెంకటేష్, రవి, మధు, నాగేశ్వరరావు, సరిత అనురాధ ,ప్రకాష్ ,హేమ, సూరి, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో పరిష్కారం చూపాలి: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దిష్ట కాలవ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంత%శీ%గా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమ%శీ%లో డి ఆర్ ఓ కోదండ రామిరెడ్డి తో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు ఎస్ డి సి శ్రీనివాసులు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖకు-125, మండల పరిషత్ - 2, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ - 2, పోలీస్ శాఖ -4, జిల్లా పౌరసరఫరాలశాఖ - 1,నీటిపారుదల శాఖ -5, మునిసిపల్ కమిషనర్ -4, విద్యుత్ శాఖ -3, హౌసింగ్ -4, జిల్లా విద్యాశాఖ అధికారి -3, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ -1, పిడి డిఆర్డిఏ -4, పిడి డ్వామా - 2, జిల్లా పశుసంవర్ధక శాఖ -4, ఏపీఎస్ఆర్టీసీ - 1, ఏ పి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ - 1, కలిపి మొత్తం 166 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ముక్కంటి సేవలో ఏపీఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం ఏపీఈ ఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఏపీఈఆర్ సీ సీఎండీ సంతోషరావు, ఎస్ఈ కృష్ణారెడ్డి, ఈఈ వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ విద్యుత్‌ను పరిశీలించిన ఏపీఈఆర్ సీ ఛైర్మన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని మాడవీధుల్లో ఏర్పాటు చేసిన భూగర్భ విద్యుత్ లైన్లను సోమవారం ఏపీఈఆర్ సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి పరిశీలించారు. అంతేగాకుండా భూగర్భ విద్యుత్ కేబుల్ సాంకేతిక పరీక్ష నిర్వహించారు. ఈ సాంకేతిక పరీక్ష విజయవంతం అయింది. ఇందులో భాగంగా ఆయన కొత్తగా ఏర్పాటు చేసిన నియంత్రికలు, భూగర్భ కేబుల్ సామర్థ్యాల సాంకేతికను ప్రత్యక్షంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు త్వరలో పూర్తి అవుతాయని... ప్రస్తుతం విద్యుత్ వీధి దీపాలు రోడ్డుకి ఇరువైపులా ఉన్న స్తంభాలకు అమర్చి ఉన్నందున త్వరితగతిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను తొలగించాలని ఆయన సూచించారు. ఎంతో ప్రతిష్ఠా త్మకంగా ఏర్పాటు చేసిన ఈ కేబుల్ వ్యవస్థను అత్యాధునిక పద్ధతిలో చేపట్టినట్లు జస్టిస్ నాగార్జు నరెడ్డి తెలిపారు. దీనివలన ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్ సీ సభ్యులు ఠాగూర్ రామ్ సింగ్, సీఎండీ కె. సంతోష్ రావు, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టరు ఎన్.వి.సుబ్బరాజు, కె.శివ ప్రసాద్, ఎస్ ఈ కృష్ణారెడ్డి, ఈఈ ఎన్ వాసురెడ్డి, ఎన్ దామోదర, నాగేశ్వరరావు, సతీష్ బాబు, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర - గూడూరు : డాక్టర్ సిఆర్ రెడ్డి పెన్షనర్ల భవనంలో ఆదివారం రాత్రి గూడూరు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ బయ్యా రవికుమార్, ఆర్. రవిచంద్ర రెడ్డిని అధ్యక్షునిగా కే. శివయ్య సెక్రటరీగా పి. వీరేంద్రనాథ్ ట్రెజరర్‌గా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గూడూరు లయన్స్ క్లబ్ సీనియర్ క్లబ్ అని చేసేటి కృష్ణయ్య వైజె. ప్రభాకర్ రెడ్డి జెపి. వెంకటేశ్వర్లు ఈ క్లబ్ నుండి గవర్నర్లుగా ఎంతోసేవ అందించారని గుర్తుచేశారు. నూతన కార్యవర్గం కూడా తమ సేవా కార్యక్రమాల్ని విస్తృత పరచాలని కోరారు. రీజియన్ చైర్మన్ లయన్ డివి. శరత్ బాబు నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ వై. గురునాథం, లయన్ ఎస్ఎస్ వి. రామ్మోహన్రావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్. రియాజ్ అహ్మద్, మురళి రెడ్డి, వాకటి రామ్మోహన్, రూపేష్ రెడ్డి, సోమిశెట్టి చెంచురామయ్య, రజనీకాంత్ రెడ్డి, మదనమేటి రమణయ్య, లాయర్ ఇస్సాకు, సీనయ్య పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ సాంకేతిక కళాశాలకు నలుగురు విద్యార్థినులు ఎంపిక

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకొని పదవ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన నలుగురు విద్యార్థినులు ట్రిపుల్‌ఐటీకి ఎంపిక య్యారు. వీరిలో దివిష,(574)ప్రవీణ(573) దివ్య(562) పూజ(550) తదితర విద్యార్థినులు ఉన్నట్టు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం భారతి పేర్కొన్నారు.ఎంపికైన వారు నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ సాంకేతిక కళాశాలలో అడ్మిషన్ పొందారు.ఈ అవకాశం రావడానికి పాఠశాల ఉపాధ్యాయులు గత విద్యా సంవత్సరంలో సరైన ప్రణాళికతో శిక్షణ ఇవ్వడం జరిగింది.పైగా ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం వహించడం వల్ల ట్రిపుల్ ఐటీ అవకాశం వచ్చేటట్లుగా కృషి చేయడం జరిగింది. దీంతోపాటు పాఠశాలకు అనుగుణంగా ఉండి సకాలంలో సిలబస్ కంప్లీట్ చేయడం వల్ల పరీక్షలో ఉత్తమ ఫలితాలు విద్యార్థినులు సాధించారు. ట్రిపుల్‌ఐటీ సాంకేతిక కళాశాలకు అడ్మిషన్ పొందిన నలుగురు విద్యార్థినులును ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం భారతీయ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో రహదారుల విప్లవం

- ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : మాస్టర్ ప్లాన్ రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే భూమన, టిటిడి జేఇఓ వీరబ్రహ్మం, ఎస్వీ విసి రాజారెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తిరుపతి నగరంలో ప్రారంభించిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, తీసుకు రాభోతున్న మరిన్ని రహదారులతో పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో రహదారుల విప్లవం మొదలైందని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతిలో నిర్మించబోవు మాస్టర్ ప్లాన్ రోడ్లను సోమవారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, టీటిడి జేఇఓ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రాజారెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, అధికారులు చెన్నారెడ్డి కాలనీ నుండి ఇస్కాన్ రోడ్డును కలిపే రహదారిని, ఎస్వీ యూనివర్సిటీ నుండి అలిపిరి వైపు వచ్చే రహదారులను, జబ్బార్ లే అవుట్ నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వెనుక వచ్చే రహదారిని, శ్రీనివాసం వెనుక నుండి వై.ఎస్.ఆర్ మార్గ్ వైపు వచ్చే రహదారిని, సబ్ వేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో పెద్ద ఎత్తున ప్రజలకి ఉపయోగపడే రహదారుల నిర్మాణాన్ని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ చాలా భాధ్యతతో, ప్రతిష్టాత్మకంగా తీసుకుని రోడ్లను వెడల్పు చేస్తే తప్ప ప్రజలకి సౌకర్యవంతంగా వుండదనే ఆలోచనతో 17 మాస్టర్ ప్లాన్ రోడ్లను, నగరంలో అంతర్గత రహదారులను, అలాగే ఫ్రీ లెఫ్టులను ఇలా అనేక రూపాలలో తీసుకురావాలనే తలంపుతో, ఒకవైపున టీటీడీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మరోవైపున ఎస్వీ యూనివర్సిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అనేక రూపాలుగా ఉన్నటువంటి సమస్యలన్నింటిని కూడా ఒకే దారికి తెచ్చి, అందరి సమన్వయంతో ఈ రహదారుల నిర్మాణం జరపాలని నిశ్చయంతో, మొత్తం అందరం కూడా యుద్ధ ప్రాతిపదిక మీద అధికారులందరూ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే భూమన తెలిపారు. తిరుపతిని ఒక గొప్ప వేదికగా మొత్తం ఆంధ్ర రాష్ట్రమే కాకుండా భారతదేశంలోనే ఒక రీసెర్చ్ చేయడానికి, రోడ్లను ఎలా ఆధునికరించడానికి తిరుపతి ఒక బ్రాండ్ గా తీసుకొని వచ్చే రోజు తొందరలోనే వస్తుందన్నారు. తిరుపతిలోని రహదారులకు, రోడ్లకు వెంకటేశ్వర స్వామికి సేవ చేసినటువంటి పుణ్యమూర్తులు, మహాత్ములు, దాసులు, చక్రవర్తులు, అర్చకులు, ఆళ్వారుల పేర్లను పెట్టడం జరుగుతుందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటిడి చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, బొగ్గుల పుణిత, పుల్లూరు అమర్నాథ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, డిఈ గోమతి, సర్వేయర్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

సచివాలయంలో జోరుగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని 13వ సచివాలయ పరిధిలో సోమవారం రోజున 30 వ వార్డు కౌన్సిలర్ కొండవీటి నటరాజ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి వైస్ చైర్మన్ నాగేంద్ర మున్సిపల్ సచివాలయ కన్వీనర్ వరదారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడం కోసం ఈ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా 30 వార్డు పరిధిలో ఉన్న దాదాపు 437 మందికి అవసరం ఉన్న సర్టిఫికెట్లను మంజూరు చేసి అప్పటికప్పుడే దరఖాస్తుదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటింటాప్రభుత్వం ద్వారా ప్రజలకు కావాల్సిన సేవలను అందించడం జరిగిందని అదే రీతిలో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఒక వరం లాగా ఉపయోగపడడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజలకు అందించడం జరిగిందని తెలియజేశారు. 30వ వార్డులో ఎప్పటికప్పుడు కౌన్సిలర్ కొండవీటి నటరాజ ప్రజా అవసరాలు తెలుసుకొని తమ దృష్టికి తెచ్చి పనులు చేయించడం జరిగిందన్నారు. ప్రజల తాగునీటి కోసం వార్డు నందు రెండు వాటర్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సుబ్బరాయప్ప వైసిపి నాయకులు సందీప్ జై కృష్ణ నాన్ బాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ముందుండాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక అభివృద్ధి చెంది ముందుండాలని జడ్పిటిసి మురళీధర్ అన్నారు. పులిచెర్ల మండలం పాళెం లో సోమవారం స్వయం సహాయక సంఘాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మాట్లాడుతూ స్వయం సంఘాల ద్వారా మహిళలకు విరివిగా రుణాలు అందజేయడం జరుగుతుందని ,ఈ రుణాలతో స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తద్వారా కుటుంబానికి సహాయకంగా ఉంటారని అన్నారు. మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత ముందుకు పోవాలన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఆదర్శ సంఘాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ మంజుల, సీసీ తేజవతి, సంఘమిత్ర శ్రీలత, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: బాల్యవివాహాలపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఐసీడీఎస్ సీడీపీవా పద్మసుంద అన్నారు. సోమవారం సీడీపీవా బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవా మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది తమ పరిధిలో మేజర్, మైనర్ బాలికల వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. వివాహాలను ప్రతి ఒక్కరూ ఆధార్ ద్వారా నిర్ధారించే వయస్సును బట్టి వివాహాలకు అనుమతి ఇవ్వాలని సూచించారు. కొందరు ఆస్తుల కోసం బాల్యవివాహాలు చేసి చేతులు దులుపుకుంటున్నారని అలాంటి విషయాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వరకట్న వేధింపులపై కూడా దృష్టి సారించాలన్నారు. బాలింతలకు, గర్భవతులకు సమావేశాలు ఏర్పాటు చేసి రక్తహీనత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఇందిరా, శ్యామిని, అంగన్వాడీ సిబ్బంది పలువురు కార్యాలయంలో బేటీ పాల్గొన్నారు.

ఘనంగా రచయితల వర్ధంతి దినోత్సవం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రచయిత లైన గుర్రం ఝాషువ ,సర్ ఆర్థర్ కాటన్ 24.7.23 వ తేదీ న వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు మాట్లాడుతూ రచయిత ల జీవిత చరిత్ర విపులంగా వివరించారు. ఆరోజుల్లో శ్రీ గుర్రం ఝాషువ అవమాన ములకు ,ఛీత్కార లకు భయపడ కుండా కలమే ఆయుధంగా చేసుకొని ఆయన రచించిన కథలు కు మెచ్చి సత్కరించబడిన వ్యక్తి అని అన్నారు.అలాగే తన రచనల తో సమాజంలో మార్పులు తెచ్చి సమానత్వం ను చాటారు.ఇదే విదంగా గోదావరి లో అక్కడ ప్రజల కోసం ఆనకట్ట కట్టి నీటిని నిల్వ చేసి ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ప్రజలు పంటలు పుష్కలంగా పండించడానికి దోహదం చేసి అపర ఆహార భగీరథుడు సర్ అర్థన్ కాటన్ దొర అయ్యాడని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ అధికారి జయరామ్ అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

సిఆర్సి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం నందు రేపటినుండి జరగబోయే సిఆర్సి శిక్షణా కార్యక్ర మానికి సంబంధించిన సిఆర్సి హెడ్మాస్టర్ జాయింట్ సెక్రెటరీ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక స్థాయిలో ప్రాథమికోన్నత స్థాయిలో సబ్జెక్ట్ ప్రకారం సిఆర్సి సమావేశాలు జరుగుతాయి. మండలంలో ప్రాథమిక స్థాయిలో రెండు చోట్ల మండపేట కోటూరు, పెంగరగుంట, దొడ్డిపల్లె పనిచేసే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు50 శాతం జడ్.పి.హెచ్.ఎస్ పెంగరగుంట యందు ట్రైనింగ్ఇవ్వడం జరుగుతుంది. మిగిలిన50 శాతం ఉపాధ్యాయులురెండవ రోజు హాజరు కావడం జరుగుతుందన్నారు. సబ్జెక్టులకు సంబంధించి జూలై 25 వ తేదీ నుంచి తెలుగు గణితం జీవశాస్త్రం సబ్జెక్టులతో ట్రైనింగ్ జరుగుతుంది.అదేవిధంగా 26వ తేదీ హిందీ ఇంగ్లీష్ రసాయన శాస్త్రం సాంఘిక శాస్త్రాలతో జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రభుత్వం బాలుర పాఠశాల జడ్పీహెచ్ఎస్ పెంగరగుంట పాఠశాలలో ట్రైనింగ్ జరుగుతుంది. ఈ శిక్షణా కార్యక్రమానికి ఆయా పాఠశాలల్లో 50 శాతం టీచర్లు మొదటి రోజు హాజరు కావాలి. రెండవ రోజు 50 శాతం తప్పక హాజరుకావాలని ఎంఈఓ లీలారాణి తెలిపారు.

అలరించిన సంగీత సాహితీ గేయధార

విశాలాంధ్ర - కార్వేటినగరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం డైట్ ఆడిటోరియంలో నిర్వహించిన డాక్టర్ విబి సాయి కృష్ణ యాచేంద్ర 408వ సంగీత సాహితీ గేయధార అందరిని అలరించింది.సాహిత్యానికి సంగీతంతో కూడిన గేయ ధారనుజోడించి అలరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం అమెరికా టెక్సాస్ యూనివర్సిటీ శాస్త్రవేత్త పుదూరు జగదీశ్వరన్ మాట్లాడుతూ తెలుగు సాహితి సంగీత ప్రాశస్త్యా న్ని తెలియజేయడానికి అమెరికాలో యాచేంద్ర వారిచే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమాన్ని శతావధాని ఆముదాల మురళి సంచాలకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శేఖర్, ప్రాశ్నికులుగా డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్,ఐజేఏఎస్ టెక్నాలజీస్ డైరెక్టర్ సి శోభరాజు ఆచార్య,పీసీ వెంకటేశ్వర్లు,ఎంపీపీ లతబాలాజీ డాక్టర్ ఈజీ హేమంత్ కుమార్, హంసధ్వని లు సంగీత గేయధారను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ నిర్వాహకులు విజయ్ కుమార్ పిళ్లై, శశిధర్ రెడ్డి, హేమాద్రి ,రాజశేఖర్ ,రాజేష్ సుకుమార్ రాజు, గుణశేఖర్, గాజుల నాగేశ్వరరావు, సర్పంచ్ ధనంజయ వర్మ,గాయత్రి , భాస్కర రాజు,మరియు స్థానిక ప్రముఖులు, డైట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

దళిత రైతుకు కలెక్టర్ న్యాయం చేయాలి

సిపిఐ,డిహెచ్‌పీఎస్ డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు జిల్లా ఐరాల మండలం కాణిపాకం దళితవాడలో నివసించు చిన్నపాటి రైతు భాస్కరయ్య సంబంధించిన వ్యవసాయ భూమికి పొలాలకు తరతరాలుగా ఏటి వంక,చెరువు నీళ్ళు, వర్షపు నీళ్ళు వస్తున్న కాలువను పూడ్చి పొలానికి నీళ్లు రాకుండా చేసిన వారిపై చర్య తీసుకుని దళిత రైతు భాస్కర య్య పొలాలకు నీళ్లు సరఫరా అయ్యే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ, డి.హెచ్.పి.యస్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐచిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ తరతరాలుగా దళిత రైతు సంబంధించిన వ్యవసాయ పొలాలకు చెరుకు తోటలకు పైనుండి చెరువు నీళ్లు, ఏటివంక నీళ్లు, వర్షపు నీళ్ళు కాలువల ద్వారా వస్తున్న నీటి ద్వారా పొలాలు పండించు కుంటున్న భాస్కరయ్య పొలాలకు నీళ్లు రాకుండా కాలువను పూడ్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఐరాల మండలం రెవెన్యూ అధికారులకు తెలియజేసిన న్యాయం చేయకపోవడంతో దళిత రైతు

భాస్కరయ్య కుటుంబానికి జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు వి.సి. గోపీనాథ్, కే.మణి, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) నాయకులు దాసరి చంద్ర, పెనుమూరు బాబు, పి.రఘు దళిత రైతు భాస్కరయ్య కుటుంబ సభ్యులు వన్నూరుమ్మ ,అమృత,కస్తూరి, ఆనందయ్య, కన్నయ్య ,సుబ్రహ్మణ్యం, జయరామ్ పాల్గొన్నారు.

మహా సభజయప్రదం చేయండి:ఎమ్మార్పిఎస్

విశాలాంధ్ర-పలమనేరు : మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు మాదిగలంతా అంతిమ యుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు నాగరాజు హాజరై మాట్లాడుతూ ఆగస్టు 2వ వారం హైదరాబాదులో 30 లక్షల మంది మాదిగలతో తలపెట్టిన మాదిగల విశ్వరూపం మహాసభకు తరలి వెళ్లి సభను జయప్రదం చేయాలని తెలిపారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా దుద్దు రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 5 మండలాలు చెందిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు కార్యకర్తలు హాజరవుతారన్నారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపకులు అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ కోసం గత 29 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన అంశమని జాతీయ పార్టీలు రాజకీయ పార్టీలు ఆమోదం తెలుపుతున్న వాటిని ఆచరించ కుండా ఎస్సీ వర్గీకరణ చేయడంలో జాప్యం నిర్లక్ష్యం జరుగుతుంద న్నారు. మాలలు వర్గీకరణ జరగకుండా అడ్డుకుంటూ ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపడుతామని హామీ ఇచ్చి కూడా అధికారంలోకొచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తూ మాదిగలను ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. ఇలా అన్ని పార్టీలు మోసం దగా చేస్తూ మాదిగలకు ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించేందుకుతాడోపేడు తెలుసుకొ నేందుకు గాను ఆగస్టు 2వ వారంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపకులు అధ్యక్షులు

మందకృష్ణ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మాదిగలతో హైదరాబాద్ కేంద్రంగా మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతి పేరు కూడా చెప్పుకునే పరిస్థితిలో ఉన్న మాదిగలకు నేడు గర్వంగా నేను మాదిగలను అని చెప్పుకునే స్థాయికి ఎమ్మార్పీఎస్ తీసుకొచ్చిందన్నారు. చేపట్టిన ఉషా మెహరా కమిషన్,లో కూర్ కమిషన్ అని కూడా వర్గీకరణ న్యాయమైన అంశంగా తీర్పు చెప్పివర్గీకరణ చేయకపోవడం వల్ల మాదిగల నష్టపోతున్నట్లు తెలపడంజరిగిందన్నారు. హైదరాబాదులో మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభకు అన్ని మాదిగ పల్లె నుండి పెద్ద ఎత్తున రావాలని సభను జయప్రదం చేసేందుకు సిద్ధం కావాలని తెలిపారు.ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ దుద్దు రామకృష్ణ. యువరాజ్ మాదిగ. సీనియర్ నాయకులు జగన్నాథం వెంకీ, ఎంఎస్పి కన్వీనర్ డ్రమ్స్ మణి, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ రవీంద్ర నాని,నాగేంద్ర నరేంద్ర, శరవణ,వెంకటేశు వెంకటరమణ, సతీష్, గోవిందప్ప, బుజ్జి,చిన్న, లోకేష్,నవీన్, మణి, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 294 అర్జీలు

విశాలాంధ్ర -చిత్తూరు : స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,డి.ఆర్.ఓఎస్. రాజశేఖర్ తో, కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో భాగంగా మొత్తం 294 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, వినతులను అందజేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీలమీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా డి.ఆర్.ఓను మరియు జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో 24 అర్జీలు, నగర కార్పొరేషన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి ఐదు అర్జీలు అందాయి.

ఇంటింట తెలుగుదేశం విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో తెలుగుదేశం పార్టీ ఆ పార్టీ మాజీ మంత్రి ఎన్. అమర్నాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 28 న గోనుమాకులపల్లి,29న కుంభార్లపల్లి,బోడిగుట్టపల్లి,30 వతేది యాలకల్లు,ఓగు, 31 వతేది ముదరందొడ్డి, ఆగస్టు ఒకటో తేదిన చింతమాకులపల్లి, బోయచిన్నాగనపల్లి, పంచాయతీ ల్లో ఇంటింట తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పి. ఎం. ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు కార్యక్రమం విజయవంతం కావడానికి చేపట్టాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. మండలంలో ఏ కార్యక్రమం చేపట్టినా సాంప్రదాయం ప్రకారం గోనుమాకులపల్లి పల్లె నుండి చేపట్టే ఆనవాయితీ కొనసాగింపులో భాగంగా 28 వ తేది శుక్రవారం మండలంలోని ప్రతి ఒక్క తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఇంటింటా తెలుగు దేశం పార్టీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామచంద్రనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాధ్, మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడు, క్లస్టర్ ఇన్చార్జి రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమర్, మాజీ జెడ్పీటీసీ చౌడప్ప, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నాగభూషణం, మాజీ మండల ప్రధాన కార్యదర్శి సోము, మాజీ జెడ్పీటీసీ విశ్వనాథ్, పాల వెంకట్రమనక,మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు లక్షణ్, వి. కోట పంచాయతీ ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు, మాజీ ఎంపీటీసీ రామ్మూర్తి ఆచారి, భక్తవత్సలంనాయుడు,నాయకులు గుణ, హరినాద్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి ప్రమాణస్వీకార వేడుక

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని దండుపాళ్యం రోడ్ లో గల ఏఆర్ ఫంక్షన్ హాలు నందు పట్టణ రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ సభ్యులు ఆదివారం రాత్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నో అనిల్ కుమార్ కార్యదర్శిగా సి ఎస్ రాజారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలను 2023 24 కాలపరిధిలో విస్తృతంగా ముందుకు తీసుకువెళ్తూ మెడికల్ క్యాంపులు హై క్యాంప్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ వెటర్నరీ క్యాంప్ ప్రజలకు ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమాలు లాంటివి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి రోటరీ క్లబ్ డైరెక్టర్స్ డాక్టర్ ప్రభాకర్ డాక్టర్ చరణ్ కుమార్ పూల త్యాగరాజు సుధాకర్ రెడ్డి ఆవుల హరిప్రసాద్ మునిరాజా సురేష్ నాన్ బాల్ గణేష్ డాక్టర్ హరి గోపాల్ ప్రవీణ్ హర్షదాలి జాన్ తదితరులు పాల్గొన్నారు.

నెలల తరబడి పనిచేయని ఎస్సై సెల్ నెంబర్...?

- వాడుకలోకి తెస్తాం.డిఎస్పీ రవికుమార్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గ్రామీణ ప్రాంతాల్లో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా,ప్రమాదాలు జరిగినా వెంటనే స్థానిక ఎస్సై సెల్ కు కాల్ చేసి చెబుతుంటారు. అయితే సుమారు నెల రోజులుగా ఎస్సై సెల్ స్విచ్ ఆఫ్ లో ఉంది.కారణాలు ఏమో పోలీసు ఉన్నతాధికారులకే తెలియాలి.ఇటీవల ఎస్సై గా లోకేశ్ విధులు నిర్వహిస్తూ శాఖాపరమైన చర్యలలో భాగంగా వీఆర్ కు వెళ్లారు.అప్పటి నుండి స్థానిక ఎస్ఐ కి ప్రభుత్వం కేటాయించిన సెల్ నెంబర్ 9440900691 స్విచ్ ఆఫ్ లో ఉంది.అయితే చాలా మంది ఎవరికి కాల్ చెయ్యాలో తెలీక పోలీసు స్టేషన్ వద్దకే వెళ్లి పోలీసులకు చెప్పాల్సిన పరిస్థితి దాపురించింది.పోలీస్ స్టేషన్ లు పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా పట్టించుకోకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అత్యవసర పరిస్థితి ఎదురయితే ఇంక అంతే సంగతులు.దీంతో స్థానిక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదే విషయమై నగరి డీఎస్పీ రవికుమార్ ను వివరణ కోరగా వెదురుకుప్పం ఎస్సై కి కేటాయించిన సెల్ నెంబర్ పనిచెయ్యలేదని విషయం మా దృష్టికి రాలేదన్నారు. ఇలాంటివి వెంటనే మాదృష్టికి తీసుకురావాలని అన్నారు. తక్షణమే సెల్ నెంబర్ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

మహిళా శక్తి ప్రచార రథయాత్ర ప్రారంభం

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న మహిళా సంక్షేమం కోసం మినీ మేనిఫెస్టోలో పలు పథకాలు ప్రకటించడం జరిగింది అందులో భాగంగా మహిళలకు అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర పార్టీ మహిళా శక్తి ప్రచార రథయాత్ర ప్రారంభించి అందులో భాగంగా సోమవారం రోజున ప్రచార రథం పుంగునూరుకు రావడం జరిగింది. ఈ ప్రచార రతాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ మండల పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది. ఈ ప్రచార రథం పట్టణంలోని పురవీధుల్లో మహాశక్తి కార్యక్రమంపై అడుగడుగునా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మహాశక్తి ద్వారా మహిళల సంక్షేమం అభివృద్ధి రెండు అందుతాయని తద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. మహిళలు రాణించినప్పుడే ఆ కుటుంబాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని మా నాయకుడు భావించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈ ప్రచార రతాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వి. కోట పంచాయతీ

బలిజ అభ్యుదయ సేవా సమితి సభ్యుల ఎన్నిక

విశాలాంధ్ర - వి. కోట: వి. కోట పంచాయతీ బలిజ అభ్యుదయ సేవా సమితి కన్వీనర్లుగా పంచాయతీ పరిధిలోని పత్రపల్లి గ్రామానికి చెందిన మురళీ అలాగే దాసార్లపల్లి గ్రామానికి చెందిన రమేష్ లను సమితి మండల అధ్యక్షులు ఎం. ఆర్. ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు జి. ఎం. సుబ్రమణ్యం (సుబ్బన్న) ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సోమవారం సరిహద్దు రాష్ట్రం కర్నాటక లోని స్వర్ణకుప్పం క్రాస్ లోని కైవారం తాతయ్య దేవాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో వీరిద్దరిని నియమించినట్లు తెలిపారు. మా పై మండల కమిటీ ఉంచిన నమ్మకాన్ని పెంచుతూ పంచాయతీ పరిధిలోని బలిజ కులస్థుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా కన్వీనర్లు గా ఎన్నికైన మురళీ, రమేష్ లు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారు ఏ. నాగ రాజేంద్ర, డి. ఆర్. బాలగురునాద్, ఉపాధ్యక్షులు పొట్టు భాస్కర్, కార్యదర్శి సతీష్, ట్రెజరర్ ముకుంద నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాయి కృష్ణ యాచేంద్రకి పూర్వ విద్యార్థులచే సన్మానం

విశాలాంధ్ర-కార్వేటినగరం : ప్రముఖ సంగీత సాహిత్య గేయ ద్వారా పితామహులు డాక్టర్ విబి.సాయి కృష్ణ యచేంద్రకి కార్వేటినగరం నైట్ నందు ఆర్ కె ఎస్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్, పూర్వ విద్యార్థులు శశిధర్ రెడ్డి, విజయ్ కుమార్ పిళ్ళై, హేమాద్రి,నాగేశ్వరరావు, రాజశేఖర్, రాజేష్, ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ ధనంజయ వర్మ, ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థలు బంద్

ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బి.ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నిర్వహించే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు .స్థానిక ఎన్జియు భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా మంగళవారం స్కూలు కాలేజీలు బంద్ చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి, అలాగే మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలి, పెండింగ్లో ఉన్నటువంటి విద్యా దీవెన ,వసతి దీవెన వెంటనే రిలీజ్ చేయాలి, అలాగే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు.

ప్రజలంతా టిడిపి వైపే

విశాలాంధ్ర-కార్వేటినగరం : రాష్ట్రంలో ఎపుడు ఎన్నికలు నిర్వహించిన ప్రజలంతా టిడిపి పార్టీ వైపే ఉండే చంద్రబాబు నాయుడు ని సీఎం చేస్తారని చిత్తూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు అరుణ అన్నారు. సోమవారం మండలంలోని కెఎం పురం గ్రామంలో టిడిపి మేనిఫెస్టో మహాశక్తి గురించి మహిళలకు వివరించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని మహిళలకు తెలిపారు. కెఎం పురం గ్రామంలో టిడిపి కంచుకోట అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, మాజీ డిఎల్ డి ఏ చైర్మన్ తిరుమల నాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు విజయకుమార్, కార్యదర్శి బాలాజీ,టిడిపి నాయకులు బీగాల రమేష్, కుమ్మర దామోదరం,ధనంజయవర్మ,సోమశేఖర్ యాదవ్,మునికృష్ణ, సందాని, దాము,తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

విశాలాంధ్ర -చిత్తూరు: నగరంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి1.750 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు వన్ టౌన్ పోలీసులు తెలిపారు. చిత్తూర్ రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయిని విక్రయించడానికి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి అజమతుల్లా, మోహన్, రాహుల్ అనే వ్యక్తులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

చక్రధర్ సిద్దాంతికి దైవజ్ఞ రత్న అవార్డ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జ్యోతిష్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర నంది అవార్డుతో పాటు మరెన్నో అవార్డులను తన సొంతం చేసుకున్న ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్ చక్రధర్ సిద్దాంతిని దైవజ్ఞ రత్న అవార్డు వరించింది. ఆదివారం విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో హైదరాబాద్ కు చెందిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ వారు దైవజ్ఞ రత్న అవార్డును ,తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ దీక్షితులు చేతుల మీదుగా డాక్టర్ చక్రధర్కు ప్రదానం చేయించి గౌరవించారు. ఆయన ప్రతిభను కొనియాడారు.జ్యోతిష్య శాస్త్రం గొప్పదనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని సూచించారు. దైవజ్ఞ రత్న అవార్డును అందుకున్న డాక్టర్ చక్రధర్ సిద్దాంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ అవార్డ్ అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. భవిష్యత్తును తెలియజేసే జ్యోతిష్య శాస్త్ర విలువలను బావితరాలకు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.. ఈ సమ్మేళనా కార్యక్రమంలో విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ అధినేత విశ్వనాథ్ , కంచికామకోటి ఆస్థాన పండితులు లక్కావజ్ఝల విజయ సుబ్రహ్మణ్యం సిద్ధాంతి,ఇతర జ్యోతిష్య పండితులు పాల్గొన్నారు.

గుర్రం జాషువాకు ఘన నివాళులు

విశాలాంధ్ర-పలమనేరు : నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా కు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యం కళామందిరంలో సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. జాషువా వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి తులసి నాదం నాయుడు మాట్లాడుతూ రాజు కంటే కవి గొప్పవాడని చాటిన దిశాలి జాషువా అన్నారు. ఆయన రచించిన గబ్బిలం,పీరదేసి , బాపూజీ ముంతాజ్ మహల్, క్రీస్తు చరిత్ర శిశువు లాంటి రచనలు తెలుగు భాషను సుసంపర్ణం చేసామన్నారు. చిత్కారాలు పొందిన చోటనే సత్కారాలు అందుకున్న కవి కోకిల జాషువా అని కొనియాడారు. స్మశాన వాటిక గురించి ఆయన రాసిన పద్యాలు ప్రజల నోళ్ళలో నానుతుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, శంకర్ రెడ్డి, కౌశిక్, చరణ్, భార్గవి, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విజయనందరెడ్డిని సన్మానించిన ఎంపీపీ

విశాలాంధ్ర - కార్వేటి నగరం : రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయనందరెడ్డిని కార్వేటినగరం ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో సోమవారం చిత్తూరులో ఘనంగా సాల్వాల కప్పి సన్మానించారు. ఎంపీపీ వెంట కార్వేనగరం సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి,ఎంపిటిసి ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదంచేయండి

విశాలాంధ్ర - తిరుపతి : రేపు బంద్ జైప్రదం కోసం ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, పిఆర్ఎస్ఎఫ్,ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ మెయిన్ భవన్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భం గా ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కోటే హేమంత్, పిఆర్ఎస్ఎఫ్ నాయకులు సుంకు రవీంద్ర జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఒక మాట, వచ్చిన తర్వాత పూర్తిగా విద్యార్థుల సమస్యలను, పక్కన పెట్టి పూర్తిగా విద్యార్థుల భవిష్యత్‌ని నాశనం చేస్తున్నారన్నారు .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలి ప్రభుత్వ పాఠశా లల విలీనాన్ని విరమించుకోవాలి .ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి .ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలి,హాస్టల్ విద్యార్థులకు పెరిగిన నిత్యవసర ధరలకు అనుగునంగా మెస్ ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి.కార్పొరేట్ కళాశాలలో, పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి,పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల నిధులను తక్షణమే విడుద చేయాలి,డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్ , మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలి, విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ , టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి విశ్వ విద్యాలయాల అభివృద్ధికి 200 కోట్లు నిధులు కేటాయించాలి. రాజకీయ జోక్యాన్ని నివారించి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపా డాలి, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకి మెగా డీఎస్సీ నిర్వహించాలి ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ, వెనుకబడిన హాస్టల్స్ మౌలిక వసతులు కల్పించాలి .కుక్ కమాటి వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలి.రేపు బంద్ సందర్భంగా ఎస్వి యూనివర్సిటీ పరిధిలోవున్నా డిగ్రీ 2,4 సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు యూనివర్సిటీ సిఇ తెలియచేసారు.రేపు బంద్‌కి విద్యార్థులు, విద్యాసంస్థల యాజ మాన్యం వారు స్వచందంగా బంద్‌కి మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమం లోయూనివర్సిటీ ఏఐ ఎస్ఎఫ్ అధ్య క్షులు సుందర్, నవీన్, నగర నాయకులు ప్రవీణ్,చంద్ర నాయక్, వేణు, సురేంద్ర, టిఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయ కులు రామ కృష్ణ, వెంకటేష్, పిఆర్ఎస్ఎఫ్ నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికరులతో ఆర్డీఓ సమీక్ష

విశాలాంధ్ర - గూడూరు : వెంకటగిరి, గూడూరు మున్సిపాలిటీలకు సంబంధించిన టౌన్సోమవారం సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.రీ సర్వేలో భాగంగాగూడూరు, వెంకటగిరి మండలాల విలేజ్ సర్వేయర్లు స్టోన్ ప్లాంటేషన్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇన్ స్పెక్టర్ ఆఫ్ సర్వే స్టోన్ ప్లాంటఘషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచిం చారు. ఈ సమావేశంలో గృడూరు మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వర్లు, సర్వేయర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకు వెళ్లి సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీడీవో నరసింహారావు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సమస్యలు పరిష్కా రానికి సచివాలయం సిబ్బంది గడపగడపకు వెళ్లి సమస్యలను గుర్తిం చాలని సోమవారం ఎంపీడీవో నరసింహారావు సచివాలయం సిబ్బ ందికి వాలం టీర్లకు ఆదేశించారు మండలంలోని పార్లపల్లి సచివాలయం పరిధిల మంగళవారం జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమం లో ఎలాంటి సమస్యలు తలెత్త కుండా కార్యక్రమాన్ని సజావుగా సాగే విధంగా వాలం టీర్లు సచివాల యం సిబ్బంది గడపగడపకు వెళ్లి సమస్య ను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. సురక్ష కార్యక్ర మంలో ద్వారా ఈ ప్రత్యేక క్యాంపుల నిర్వహించి సమస్యను గుర్తించిన వారికి (జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజున్, హౌస్ హెూల్డ్ డివిజన్, ఆదాయం, ధ్రువపత్రాలు) మొదలైన 11 రకాల ధ్రువీకరణపత్రాలుకు ఎలాంటి సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా అందించనున్నారు. వాలంటీర్లు, సచి వాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కూడిన కమిటి సచివా లయం పరిధిలో ఉన్న ప్రతి ఇంటినీ పరిశీలించి అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అం దని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావల్సిన పత్రాలు సేకరించాలన్నారు.ఈ దరఖాస్తులను సచివాలయానికి తీసుకెళ్లి వాటిని అక్కడ సమర్పించి వాటిని తిరిగి ఇంటి వద్దకే వెళ్లి అందజే యాలన్నారు. ఎమ్మెల్యే కార్యక్రమాన్నివిజయవంతంచేయాలనికోరారు.సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

స్పేస్ వీక్-2023 పోటీల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం వారు జూలై 17-23 వరకు నిర్వహించిన స్పేస్ వీక్ 2023లో వక్తృత్వ పోటీ,ఓపెన్ హౌజ్ క్విజ్, వర్క్ షాప్ ఆన్ రోవర్ మేకింగ్, ఇంటర్ స్కూల్ క్విజ్ తదితర కార్యక్రమలో విశ్వం విద్యార్థులు పాల్గొని బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మనీషా,ట్వింకల్,దేవాన్షి, శ్రావ్య,మేఘశ్యామ,ముని రూపేష్ లను విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్. విశ్వనాథరెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్. విశ్వ చందన్‌రెడ్డిఅభినందించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూవిద్యార్థులకు విద్యతో పాటు సర్వతో ముఖాభివృదికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

కలవగుంట భరత్‌రెడ్డికి మహాత్మాగాంధీ అంతర్జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెకు చెందిన ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డికి మహారాష్ట్రలోని పుణెకు చెందిన 'వాక్ బుక్ ఆఫ్ రికార్డ్స్' అనే సంస్థ వారు 'మహాత్మాగాంధీ అంతర్జాతీయ అవార్డు' ప్రదానం చేశారు. కలవగుంట భరత్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవను గుర్తించిన వాక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అరుదైన ఈ అత్యుత న్నత పురస్కారానికి కలవగుంట భరత్ రెడ్డిని ఎంపిక చేశారు. కలవ గుంట భరత్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ నిరుపే దలు, వృద్ధులు, యువ కులకు సేవలు అందిస్తున్న సంగతి అందరికీ తెలి సిందే. ఈ సేవలకు కలవగుంట భరత్ రెడ్డికి ఇప్పటికే పలు అవార్డులు వచ్చాయి. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయి అవార్డు ఇచ్చా రు. భరత్ రెడ్డి చేస్తున్న సేవలు జాతీయ స్థాయిలో గుర్తించి పురస్కారాలు అందచేయడం పట్ల శ్రీకాళ హస్తి నియోజకవర్గం లోని ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. భరత్ రెడ్డి సేవలు మరింత మందికి చేరువ కావాలని... పలువు రికి ఆదర్శం కావాలని... ఆయన సేవా భావ మనస్త త్వానికి మరింత గుర్తింపు దక్కాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. మహాత్మా గాంధీ అవార్డు దక్కించుకున్న కలవ గుంట భరత్ రెడ్డిని పలువురు అభినందించారు.

పటిష్టమైన ఓటర్ల జాబితాను తయారు చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ - 2024 తయారు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ - 2024 పై ఈ ఆర్వో లతో ,ఏఈఆర్వోలతో,ఎలక్షన్ డిటీలతో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ కోదండరామిరెడ్డితో కలసి సమీక్ష నిర్వహి ంచారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు ప్రత్యేక ఓటర్లజాబితాసవరణ -2024 పక్కాగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి సర్వే మేరకు జాబితాలోని మార్పులు చేర్పులు 100 శాతం కచ్చితంగా నిర్వహిం చాలని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు రాకూడదని తెలిపారు. బిఎల్వోలు ఓటర్ల జాబితా పరిశీలించి అప్డేట్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాలోని ఫామ్ 7 మరియు 8ను బిఎల్వోలు ముందస్తుగా పరిశీలించి అవగా హన కలిగి ఉండాలని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో పోలింగ్ స్టేషన్ల వివ రాలను తెలపాలన్నారు. ప్రతి క్లైమ్‌కు సంబం ధించి వచ్చిన దరఖా స్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సంబంధిత కుటుంబ సభ్యుల సంతకం వుండాలని అన్నారు. ఈ సమీక్షలో ఈఆర్వోలు గూడూరు -కిరణ్ కుమార్, వెంకటగిరి -కోదండరా మిరెడ్డి, చంద్ర గిరి- కనక నరసారెడ్డి, తిరుపతి - హరిత, శ్రీకాళహస్తి- రామా రావు, సత్యవేడు శ్రీని వాసులు, స్మార్ట్ సిటీ జియం చంద్రమౌళి, ఏఈఆర్వోలు , ఎన్నికల డిప్యూటీ తాసిల్దారులు పాల్గొన్నారు.

ఎన్‌సీఆర్‌సీ ఆర్టీఐ ఇన్‌ఛార్జిగా భరత్‌కుమార్‌నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషను రాష్ట్ర ఆర్టీఐ ఇన్ ఛార్జిగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన టి.భరత్‌కుమార్ నాయుదును నియమించారు. శ్రీకాళహస్తి పట్ట ణంలోని ఓ ప్రైవేటు పంక్షన్ హాలులో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవ స్థాపకులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు ఈ నియామకపత్రాన్ని భరత్ కుమార్ నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్‌నాయుడు మాట్లాడు తూ... వినియోగదారుల హక్కుల పరి రక్షణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఆ పదవి రావడానికి సహక రించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. ఎన్సిఆర్సి ఆర్టిఐ ఇన్ఛార్జిగా నియమితులైన భరత్ కుమార్ నాయు డుకు పలువురు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీఆర్ సీ జాతీయ అధ్యక్షులు రాజ్ కుమార్, ఏపీ స్టేట్ డిప్యూటీ ఛైర్మన్ కోటేశ్వర బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ సీఆర్ సీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా రాధిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆంధ్రపదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా తిరుపతికి చెందిన ఎస్.రాధికను నియమించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేటు పంక్షన్ హాలులో సోమవారం జరిగిన కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు ఈమెకు నియామకపత్రం అందజే శారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ... తనకు ఎన్ సీఆర్ సీ రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ రాధిక కృత జ్ఞతలు తెలియచేశారు. తనకు అప్పగించిన బాధ్యతలు మనస్సాక్షిగా నిర్వహిస్తామన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తామన్నారు. రాధిక ఉన్నత విద్యావంతురాలు శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయురాలిగా పనిచేశారు.ఎన్సిఆర్సి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శిగా నియమితులైన రాధిక కు పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి ఆర్ సి జాతీయ అధ్యక్షులు రాజ్ కుమార్ దారు,ఎన్ సీఆర్ సీ ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పేస్ వీక్ పోటీలలో కృష్ణారెడ్డి శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం డైట్ ఆడిటోరియంలో నిర్వహించిన డాక్టర్ విబి స్థానిక హథీరాంజీ కాలనీ బైరాగి పట్టెడలోని కృష్ణారెడ్డి శ్రీచైతన్యచిల్డ్రన్స్ అకాడమీ పాఠశాల విద్యా ర్థులు తిరుపతిలో ఉన్నా ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగినటువంటి స్పేస్ వీక్‌లో వివిధ పోటీలలో ప్రతిభ కనవరిచారని ఆ పాఠశాల సీఈఓబి అలేఖ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులుజనార్ధన్,హరిబాబుమరియుఉపాధ్యాయులుపాల్గొన్నారు.

కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - రామచంద్రపురం: మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ ప్రమాణాల కమిటీ సోమవారం పర్యవేక్షిం చింది. ఈ సందర్భంగా పీహెచ్సీకి వస్తున్న రోగుల సంఖ్య వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం కమిటీ సభ్యులు శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ వైద్యశా లల్లో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు, వారి సేవల ను మండల ప్రజలు సదునేగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు మురుగేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యఅధికారిడాక్టర్ హేమలత, డాక్టర్ భరద్వాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

యాత్రికులకు ఉచిత అన్నదానం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని తిరుపతి తిరుమల తమిళనాడు స్వాములకు తమ యాత్రికులకు చెన్నై నుండి తిరుమల దేవస్థానం స్వామి సన్నిధి వరకు పాదయాత్ర చేస్తున్నవారికి భక్తులకు సుమారు 150 నుండి 200 మందికి ప్రతి ఏడాది ఇలా ఐదు సంవత్సరాలుగా ఉచిత అన్నదాన కార్యక్రమం చేప దుతున్నారు రుచికమైన అన్న ప్రసాదాలు తమిళ భక్తులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేసి దాంతోపాటు అన్నదాన కార్యక్రమం చేవడతారు చెన్నై నుంచి తిరుమల వరకు ఉన్న కాలినడకతో నడుచు కుంటూ శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిని సందర్శించి వారు ముఖ్య మైన చెల్లించు కుంటారు ఇలాంటి వారికి అడుగడుగున అన్నదానం కార్యక్రమం చేపట్టి కాస్త పుణ్యం చేసుకోవాలని నా సొంత ఖర్చులతో మా స్నేహితులు ఇలాంటి ఆలోచన మాకు కలిగిందని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈకార్యక్రమంలో కృష్ణారెడ్డి గోపాల్ గిరిశేఖర్ ఆర్ముగం నాగరాజ్ మనీ తదితరులు పాల్గొన్నారు.

29న జాతీయ విద్యా విధానం -2020 మూడవ వార్షికోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ విద్యా విధానం- 2020 అమలు చేస్తున్నామని, ఈనెల 29న లోని ప్రగతి మైదాన్ లో మూడవ వార్షికోత్సవం గౌరవ భారత ప్రధాని అధ్యక్షతన నిర్వహిం చుకోనున్నామని, ఎం ఈ పి విద్యా విధానంలో విద్యార్థులకు సౌలభ్య ంగా కోర్సుల మార్పులకు అవకాశం ఇస్తూ అనేక కార్యక్రమాలు కేంద్ర విద్యాసంస్థలలో, విశ్వవిద్యాలయాల స్థాయిలో అమలు చేస్తు న్నామని తిరుపతి ఐఐటి డైరెక్టర్ కే ఎస్ సత్యనారాయణ అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు జాతీయ విద్యా విధానం 20 20పై తిరుపతిలోని కేంద్ర విద్యా సంస్థలు జాతీయ విద్యాసంస్థలు యూనివర్సిటీలు సంయుక్తంగా ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి తమ పరిధిలో అమలు చేస్తున్న కోర్సులు వెసులుబాటులు వంటివి వివరించారు.ఐఐటి డైరెక్టర్ మాట్లాడుతూ విశ్వ గురువుగా పేరు ఉన్న ప్రాచీన భారతీయ విశ్వవిద్యాలయాల స్థాయికి ఈ జాతీయ విద్యా విధానం2020 అమలుతో తిరిగి ఆ స్థాయిని తీసుకు రాగలమని అన్నారు. ఈ విధానంతో పాఠ్యప్రణాళి కలను సవరించి విద్యార్థి స్వేచ్ఛగా తన కోర్సు ఎంచుకునేలా ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ , టెక్నాలజీ కోర్సులు , ఇంటర్న్షిప్ లు, చదువుతున్న సమయంలోనే ముందుగానే నిష్క్రమించడం, అందుకు తగ్గ ధ్రువపత్రాలను కూడా అందించడం జరుగుతున్నదని అన్నారు. ఈ విధానంలో విద్యార్థి మరో ప్రాంతం గాని కళాశాల గాని ఎంచుకునే వెసులుబాటు ఉంటుందని తిరిగి కోర్సులో చేరడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. విలువలు గల విద్యా బోధన నీతి సృజనాత్మక కలలు శారీరక శ్రేయస్సు జీవనశైలి నిర్వహణ జీవావరణ శాస్త్రం పర్యా వరణ స్థిరత్వం వంటివి కోర్సులలో చేర్చడం జరిగిందని తెలిపారు. విద్యను ప్రోత్సహించడం పరిశోధనలను కేంద్రీకృతం చేయడం అంతర్జాతీయ సహకారాలతో పరిశ్రమలను ప్రోత్సహించడం సైన్సు టెక్నాలజీ కళలు సంస్కృతి వంటి ప్రాజెక్టులను చేపట్టను న్నామని తెలిపారు.ఎస్వీ యూనివర్సిటీ క్యాన్సిలర్ ప్రో.రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి విద్యకు పెద్దపీట వేస్తున్నారని యూనివర్సిటీలో ఎన్‌సిపి విధానం అమలు చేస్తున్నామని తెలిపారు ఈ విధానంతో స్కిల్ డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహిం చడం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నా రు. జాతీయ విద్యా విధానం అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఒక బెంచ్ మార్క్‌గా నిలిచిందని అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యా లయ చాన్సలర్ ప్రొఫెసర్ భారతి మాట్లాడుతూ ఎన్ సి పి విద్యా విధానం మేరకు డిప్లమా డిగ్రీ సర్టిఫికెట్ కోర్సులను అమలు చేయడం జరుగుతున్నదని స్కిల్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యతనిస్తూ వివిధ కేంద్ర సంస్థల సహకారంతో విద్యా బోధన చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. క్రెడిట్ స్కోర్ ట్రాన్స్ఫర్ విధానం ఏబిసి ఐడి మేరకు ఆన్లైన్ చేయడం జరుగుతున్నదని అన్నారు. డిజి లాకర్ గూగుల్ ఫారమ్స్ వంటి అనుసంధానంతో విద్యార్థులకు వారి సర్టిఫికెట్లు క్రెడిట్ స్కోర్ లు ఎక్కడైనా అందుబాటులో ఉండి వారికి నచ్చిన విద్యాలయాలలో చదువుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. జాతీయ సంస్కృత యూనివర్సిటీ ప్రొఫెసర్ శంకర నారాయణ మాట్లాడుతూ ప్రాచీన భారత దేశంలో నలంద తక్షశిల విశ్వవిద్యాలయాలు ప్రపంచ ప్రసిద్ధి చెందినవని ఆ మేరకు జాతీయ సంస్కృత యూనివర్సిటీలో భారతీయ సంస్కృతి బోధన తో పాటు అండర్ గ్రాడ్యుయేట్ యుజి కోర్సుల నిర్వహణ జాతీయ విద్యా విధానం మేరకు అమలు చేస్తున్నామని వీటితోపాటు ఒకేషనల్ కోర్సులు సైన్స్ కోర్సులు వంటివి హిస్టరీ మోడరన్ హిస్టరీ బోధనలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాల డిప్యూటీ కమిషనర్ మంజునాథ్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాల యాలలో ఫౌండేషన్ కోర్సుల నుండే ఎన్సీపీ అమలు చేస్తున్నామని, బాల వాటిక ఏర్పాటు చేసి ఫైవ్ ఫ్లస్ త్రీ ఫ్లస్ త్రీ ఫ్లస్ ఫోర్ అనే విధానంతో పగడ్బందీగా బోధనలు చేపడుతున్నామని పీఎం కౌశల్ యోజన, ఒకేషనల్ కోర్సులు, ఏఐ టెక్నాలజీ, ఇతిహాసాలు, ఇతర భాషలో నేర్పించడం వంటి వాటిపై బోధనలు చేపట్టడం జరుగుతు న్నదని తెలిపారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో 72 కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయని వాటిలో ఎన్సిపి అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో ఐజర్ ప్రొఫెసర్ రాజేష్ విశ్వ నాథన్ ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ హుస్సేన్, ఐఐటి డిప్యూటీ రిజి స్టార్ చమన్ మెహతా, ఎస్ వి యూనివర్సిటీ మీడియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు .

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



మీభూమి మాహామి సర్వే పనులు పూర్తిచేయాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: వైయస్సార్ జగనన్న భూరక్ష మీ భూమి మా హామీ పథకం కింద పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో సర్వే పనులు పూర్తిచేయాలని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూ రీసర్వే పథకంపై సమీక్షించారు అనంతరం అవగాహన కల్పించారు. వీఆర్వోలతో ఒక్కొక్కరిని సర్వేపై పూర్తి సమాచారం తెలుసు కున్నారు సర్వే విధివిధానాలపై వాటి ఉపయోగాలుపై సమీక్షించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్‌మాట్లాడుతూ సర్వే నిర్వహించుటకు రెవిన్యూ సిబ్బంది సిద్ధంగా ఉండా లన్నారు,జగనన్న శాశ్వత భూ హక్కు, భూ సర్వే పనులను వేగవంతం చేయాలనీ సూచిం చారు, స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి జగనన్న శాశ్వత భూ హక్కు, భూ సర్వే పనులపై సూళ్లూరు పేట డివిజన్ పరిధి లోని తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓ సమీ క్షించియున్నారు, ఈ భూ సర్వే ద్వారా భూమిహక్కు ఒకరిది.సాగులో మరొకరు ఉంటారు, గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు వివాదాలు లేని భూ రికార్డులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమం ద్వారా భూ సర్వే పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూ సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేప ట్టిందన్నారు. ఇందుకోసం భూ రికార్డుల స్వచీకరణ పూర్తి చేయడం జరిగిందన్నారు సదరు రికార్డుల ననుసరించి భూ సర్వే పనులను చేపట్టామన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కును క్రమబద్దీ కరించ దంలో రెవెన్యూ అధికారులు భూ రికార్డులతో సిద్ధంగా ఉండాలన్నారు ఈ సమావేశంలో తహసిల్దార్ భార్గవి, డిప్యూటీ తహసిల్దార్ శివయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బయ్య, వీఆర్వో భాస్కర్, వీఆర్వోలు సచివాలయం వీఆర్వోలు , దేవుని సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి మాఫియా ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

-టీడీపీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు సవాల్

విశాలాంధ్ర - చంద్రగిరి: తాను మట్టి మాఫియాను ప్రోత్సహిస్తున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని టిడిపి మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు సవాల్ విసి రారు. అధికార పార్టీ దినపత్రిక తెలుగుదేశం పార్టీ నాయకులపై విషం చిమ్ముతూందని చంద్రగిరి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ధ్వజమెత్తారు. సోమవారం పార్టీ కార్యాల యంలో ఆయ న మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి మాఫియా చేస్తూ రోజూ లక్షల్లో సంపాదిస్తున్నట్లు ఆ పత్రికలో తనపై ప్రత్యేక కథనాన్ని ప్రచు రించడం జరిగిం దన్నారు. నియోజకవర్గంలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఎవరు ఎర్రచందనం, ఇసుక, మైనింగ్, భూక బ్జాలు, సెటిల్మెంట్స్ చేస్తున్నారో అందరికి తెలిసిన అంశమేనన్నారు. సదరు పత్రికలో ప్రచురితమైన కథనం వాస్తవమని నిరూపిస్తే రాజకీయ సన్యాసం స్వీకరిస్తానని ఆయన సవాల్ విసిరారు. తప్పుడు కథనాలు రాయడమే కాకుండా అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఇంటి ఇంటికి పేపర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని మండిపడ్డారు. విలేకరి వెనుక ఉండి తప్పుడు కథనాలు రాయిస్తున్న వైసీపీ నాయకులపై చట్టపరంగా పోరాటానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు. కేవలం తప్పుడు సమాచారాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లడానికి ఉచితంగా ఆ దినపత్రికను వాడుకుం టున్నట్లు ఆరోపించారు. రెడ్డివారి పల్లెలో భారీగా ఇసుక దోపిడీ జరుగుతుందని నెల రోజులుగా పోరా డుతున్న స్థానిక ఎమ్మెల్యే స్పందించపోగా తిరిగి 24మంది టీడీపీ నాయకులపైనే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి, నిజాయితీ ఉంటే చంద్రగిరిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను గురించి వాస్తవాలు రాయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ భాషా అన్నారు. మట్టి మాఫియాపై అధికారి పార్టీ దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని ఆయన తీవ్రంగాఖండించారు. అసలు అది పత్రిక కాదని వైసిపి పార్టీ కరపత్రమని ఎద్దేవా చేశారు. కట్టుకథలు రాస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇలాంటి కథనాలు రాయడం ఆ పత్రికకు కొత్తేం కాదన్నారు. ఈ కార్యక్ర మంలో సక్కూరి ధనంజయ రెడ్డి ఐటీడీపీ మండల అధ్యక్షులు రాకేష్ చౌదరి ముస్లిం మైనారిటీ అధ్య క్షులు మన్సూర్, నాగరాజు నాయుడు, సునీల్ చౌదరి, గురుమూర్తి రెడ్డి, జగన్మోహన్ నాయుడు, కాపు వీధి సునీల్, మస్తాన్, మండలం లోకేష్ రాయల్, మంగాపురం భాస్కర్ పాల్గొన్నారు.

ఎఐటియుసి రేణిగుంట మండల అధ్యక్ష కార్యదర్శులుగా అబ్దుల్ రజాక్, కార్తిక్‌లు ఎన్నిక

విశాలాంధ్ర - రేణిగుంట : ఎ.ఐ.టి.యు.సి. రేణిగుంట మండల మహాసభ రెండో రోజు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఏఐటియుసి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైయస్ మణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ మణి మాట్లాడుతూ మహాసభలో 24 మంది సభ్యులతో మండల సమితి ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 13 మంది కార్యవర్గ సభ్యులుగా, 11 మంది సమితి సభ్యులుగా ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఎ.ఐ.టి.యు.సి. రేణిగుంట మండల కార్యదర్శిగా కార్తీక్, అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్, కోశాధికారిగా సుబ్బరాజు, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, సెల్వ, షణ్ముగం, చాముండి, సహాయ కార్యదర్శులుగా చంద్రకళ, గోవిందు, శివ, సంతోష్, ఉమా, రమణ ఎన్నుకున్నారు. 11 మంది ని సమితి సభ్యులుగాఎన్నుకోవడం జరిగిందన్నారు. కృష్ణమూర్తి. పెంచలయ్య. రసూల్. గురవయ్య. నూతన అధ్యక్ష కార్యదర్శులు రజాక్, కార్తిక్ లు మాట్లాడుతూ రేణిగుంట మండలంలో ఏఐటియుసి సంఘం బలోపేతం, విస్తరణ కోసం పనిచేస్తామని అన్ని రంగాలలో ఏఐటియుసి నిర్మాణం చేవడతామని అన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం అయ్యే వరకు కృషి చేస్తామని అన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పుడు సరిగా ధరించాలి:సీఐ

విశాలాంధ్ర - పాకాల : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పాకాల సి.ఐ ఓబులేసు తెలిపారు . సోమవారం సాయంత్రం పాకాల పట్టణంలో ద్విచక్ర వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూటర్లు ప్రయాణించేవారు హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాలకు గురైనప్పుడు ప్రాణహాని తగ్గుతుందని తెలిపారు. అలాగే స్కూటర్లపై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని, మితిమీరిన వేగంతో వెళ్లకుండా పరిమిత వేగంతో వెళ్లాలన్నారు. రికార్డులను, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. లేనిపక్షంలో అట్టి వారిపై తగిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పక్కాగృహాల పురోగతిపై హౌసింగ్ డిఈ పరిశీలన

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలోని మన్నూరు, గ్రామంలో నిర్మాణంలో ఉన్న జగనన్న పక్కా గృహాల పురోగతి ని హౌసింగ్ డి ఈ జహీరుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇంకా నిర్మాణా నికి డబ్బులు లేక మొదలుపెట్టని గృహాలకు జగనన్న లేఔట్‌లో అయితే 20000 సొంత స్థలం లో నిర్మించుకుంటున్న వారికి 40000 రూపాయలు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా జగనమోహన్ రెడ్డి ప్రభుత్వం ఇస్తుందని దీనిని సద్వినియోగం చేసుకుని గృహాలు నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏ ఈ మనపాటి రాజా వర్క్ ఇన్స్పెక్టర్ పెంచలయ్య తదితరులు ఉన్నారు.

మణిపూర్ ఘటన దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - పాకాల : మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని వైకాపా రాష్ట్ర మహిళా కార్యదర్శి పద్మజా రెడ్డి , కెవిపిఎస్ జిల్లా సంయుక్త కార్యదర్శి మధుసూదన్ రావులు వేర్వేరు ప్రకటనలలోతెలిపారు. గిరిజన మహిళలను వివస్త్రాలుచేసి ఊరేగించి అత్యాచారం చేయడం , ఒక స్వాతంత్ర సమరయోధుడి భార్యను ఇంట్లో ఉంచి సజీవ దహనం చేయడం వంటి ఘటనలకు యావత్ భారతదేశం సిగ్గు పడుతోందన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని ఇటువంటి ఘటనలకు పాల్పడిన దోషులను వెంటనే ఎన్ కౌంటర్ చేయాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.